# ఇది ఉదయం... శుభోదయం

★★★

రచన :

శ్రీ కె. బలరాం ప్రసాద్

పైనుంచి క్రిందకీ... క్రిందనుంచి పైకీ... మాసిన గడ్డంను-తడుం కొంటూ కూర్చొన్న 'అన్నయ్య'కు, పోస్టుమన్ తెచ్చి యిచ్చాడు ఓ కార్డును.

గడ్డంను తడమడం ఆపి, కార్డులోని విషయాన్ని పూర్తిగా మనస్సుతో చదివి-పూరుకొన్నాడు.

పూర్వం-అలాంటి కార్డు అందిచే చాలు! 'అన్నయ్య' ముహంలో ఆనంద రేఖలు ఎంతగా నాట్యం చేసేవో చెప్పలేం.

అవధులు లేని ఆనందంతో యిల్లంతా ఎందుకో తిరిగేవాడు.

రేపటి బ్రతుకో-సం-మేలుకొనే ఎన్నెన్నో కల్లి కనేవాడు. కాని-ఏ ఒక్క కలా ఫలించ లేదు. అతని హృదయం లోని ఆవేదనకు అంతు లేదు.

"తలవంగి లొంగి...క్రుంగి...కూర్చొంటే మనిషి నిర్జీవుడౌతాడు." అని అన్నయ్య అంతరాత్మ ఎంత చెప్పినా, ప్రయోజనం లేక పొయ్యింది.

అయినప్పటికీ-అంతరాత్మ పట్టువిడువని విక్రమార్క-నిలా-అతన్ని అనుసరిస్తోనే వుంది.

ఆత్మ ధైర్యం మనిషికి కొండంత అండ, చీకటి చుట్టూ వుందని-చేతుల్ని ముడుచుకొని-కూర్చొంటే ప్రయోజనం ఏముంద? లేదు.

చుట్టూవున్న వారు, పరిస్థితుల్ని అవగాహన చేసుకోలేక పోయినా-వార్ని ఒప్పించి-తప్పించుకొని-ముందుకు పోయిన వాడే ధీరుడు.

అన్నయ్య స్కూల్ ఫైనల్ పాసై పన్నెండేళ్ళయింది. అప్పటికి పదిహేను సంవత్సరాలు అతనికి. తాత ముత్తాతలు గడించిన స్థిర, చరాస్తులు ఏంలేవు. పై చదువులకి అవకాశం ఏమాత్రం చిక్క లేదు.

ఆనాటి నుంచీ-జానెడు పొట్టను-స్కూలు ఫైనల్ సర్టిఫికేట్ను చేత బట్టి-దేశం మీద పడ్డ అన్నయ్యకు-

"ఈ దేశం నీకేమిచ్చింది?" అని-ఎవరైనా అడిగితే-

పీక్కు-పోయిన కళ్ళు-తైల సంస్కారం లేని జుట్టు, వెన్నుకు అంటివున్న డొక్క-సమాధానాలుగా లభ్యం అవుతాయి.

బంట్రోతు-గుమాస్తా-తన అర్హతకు సరిపడే ఎన్నో వుద్యోగాల కోసం-ఇంటర్వ్యూలకి వెళ్ళిన అన్నయ్యకు ఎదురయ్యేవారు గ్రాడ్యుయేట్లు-పోస్టుగ్రాడ్యుయేట్లు.

సదరు వుద్యోగాల్ని-

లంచాల్తో కొందరు - రికమెండేశన్లతో యింకొందరు - పార్టీల్తో మరికొందరు - యింకా కొందరు ప్రభుద్దులు తన్నుకు పోయేవారు.

అన్నయ్య-

లంచం యివ్వలేడు. రికమెండేషను లేదు. పార్టీలా? ఇంపాజబుల్ మరి?

అందుకే-

నిర్జీవంగా బ్రతుకుతోన్నాడు అన్నయ్య.

మొత్తం మీద-

అంతరాత్మ బాధ పడలేక - అతి కష్టంపై ఇంటర్వ్యూకి హాజరయ్యాడు అన్నయ్య.

ఇంటర్వ్యూ ఆఫీసు - నిరుద్యోగుల కోలాహలంతో పూర్తిగా నిండి వుంది. తలోరకంగా - మాటలు కామెంట్స్ - మొదలయినవి మామూలుగాక వున్నాయి.

"ఉన్నవి రెండు వుద్యోగాలు! వంద మందికి పైగా కేండిడేట్స్! రావటం అనవసరం! కాని - రాకుండా వుండలేం! ముందే ఫిలప్ అయిపోయి వుంటాయి" అన్న ఒక నిరుద్యోగి మాడలు రివ్వున అన్నయ్య చెవుల్లో దూరాయి.

స్థిమితం లేని చిత్తంతో - బెంచీమీద కూర్చొన్న అన్నయ్యతో - నిరాశా, నిట్టూర్పులు తప్ప ఏం లేవు.

ధైర్యంగా వుండమని అంతరాత్మ ఒకవైపు హెచ్చరిస్తోనే వుంది.

"మీరూ యింటర్వ్యూకేనా?" ఉన్నట్లుండి ప్రక్క - అతను అడిగాడు అన్నయ్య వేపు అదోలా చూస్తూ.

అన్నయ్య వాలకం అతన్ని బాధించింది. చింకి చొక్కా - పాంటు బాగా మాసిన గడ్డం - మొత్తం పైన వికృతంగా వుంది అన్నయ్య రూపం.

"అవును" చెప్పాడు అన్నయ్య.

"మీదేవూరు?"

"గిజబ"

"పేరు"

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

• పవర్‌స్కూల్ • పవర్‌బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు: • మాచ్ లెస్ • పైలెట్ • పవర్ ఇంటర్‌లాక్ • బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కలర్ శర్టులు.




ఇవిగో:...

మీకు హాయినిచ్చే

బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్లతయారీలలో...ఇదొక అపూర్వ కానుక...

- కెమి బనియన్లు -

—: వివరములకు :—

Phone: 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

"అన్నయ్యా"

"ఇదే మొదటి ఇంటర్వ్యూయా?"

తన గతం సంక్షిప్తంగా చెప్పాడు అన్నయ్యా. విన్న అతని హృదయం ద్రవించి పోయింది.

బి.ఎ. పాసయ్యాడు అతను. అతని బావగారు ఈ ఇంటర్వ్యూకి-ఒక కమిటీ మెంబరు. తనకు ఎలాగూ ఒక పోస్టు రిజర్వయిందని తెలుసు. పైగా-బోలెడంత ఆస్తివుంది- "మీకు 'నా' అన్నవారు లేరా?" అడిగాడు గ్రాడ్యుయేటు.

"అమ్మ... పెళ్ళీడు వచ్చికూర్చొన్న ఒక అక్క-ఒక చెల్లాయి వున్నారు." చెప్పాడు అన్నయ్యా.

అలా చెప్తున్నపుడు - అన్నయ్యా కళ్ళల్లో కన్నీళ్ళు సుడులు సుడులుగా తిరిగి - గొంతు పూర్తిగా గాద్గదికమైంది.

గ్రాడ్యుయేటు మెదడు నిండా ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి.

పావు గంట యిట్టే గడిచి పోయింది.

"చూడండి అన్నయ్యగారు! మిమ్మల్ని చూస్తోంటే-నా హృదయం ఎందుకో బాధతో విలవిలలాడి పోతోంది." అన్నాడేగాని-చెప్పాల్సిన విషయం సూటిగా చెప్పలేక పోతున్నాడు గ్రాడ్యుయేటు.

వింటున్నాడు మాంత్రికంగా అన్నయ్యా. "మీ పట్ల నా ప్రయత్నం విశ్వాసనీయంగా జరుగుననే ఆశిస్తున్నాను." అలా అన్న గ్రాడ్యుయేటు మాటలు ఏం అర్థంగాలేదు అన్నయ్యకు.

విస్మయంగా అతన్ని చూడ్డం తప్ప ఏం లేదు అన్నయలో.

మరో అరగంట అలా గడిచిపోయ్యాక - బలవంతంగా అన్నయ్యా చిరునామాను తీసుకున్నాడు గ్రాడ్యుయేటు.

ఇంటర్వ్యూ జరిగి - నెల పైగా అయ్యింది. ఏవిషయం తెలియలేదు అన్నయ్యకు, మరా మామూలే అనేసి-వూరుకున్నాడు.

అంతరాత్మ మాత్రం -

"నీకు తప్పక ఆర్డరు వస్తుంది." అని చెప్తోంటే - అన్నయ పెదాలపై జీవంలేని దరహాసం ఒకటి నాట్యం చేసి ఆగిపోయింది.

ఇంట్లో - దిక్కు-తోచక - అచేతనంగా - కూర్చొన్న అన్నయ్యకు-

ఒక రిజిస్టరు కవరు,

ఒక మామూలు కవరు... యిచ్చిపోయాడు తపాలా బంట్రోతు.

ముందు-

రిజిస్టరు కవరును చించాయి అన్నయ్యా చేతులు. కాగితం మడతలు విప్పి-మనసులో చదివాడు. ఒకసారి - రెండుసార్లు - మూడు... నాలుగు...తనను తానే నమ్మలేక పోతున్నాడు. ఆనందంతో అతని గొంతు పెగలటం లేదు.

తల్లి - అక్క - చెల్లాయి - ఏమిటి? అంటూ చూచుటకు మూగారు. అరగంటకు పైగా కాలం ముందుకు దొర్లింది.

"మొన్న వెళ్ళిన యింటర్వ్యూలో నెగ్గాను. వారం రోజులలో వుద్యోగంలో జాయినవ్వాలని ఆర్డరు పంపారు." చెప్పాడు తడుంకుంటూ అన్నయ్యా.

అక్కడివారి హృదయాలు ఆనందంతో లయ తప్పక మ్రోగుతోంటె-

మామూలు కవర్ని విప్పి చూశాడు అన్నయ్యా. అందులోని సారాంశం యిది!

మిత్రమా!

నీలా - ఎందరో - ఈ రోజుల్లో - జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారు. డబ్బున్న మాలాంటి వారు

రీకమెండేషన్లతో, లంచాలతో, మీా వుద్యోగాల్ని తన్నుకు పోతారు, పోతున్నారు. నిజం చెప్పాలంటే - నాకు ఈ వుద్యోగంతో ఏం పని లేదు.

ఆరోజు - నీ పరిస్థితి విన్న నాకు సాటి మనిషిగా సానుభూతి చూపించటం కన్నా - పట్టెడు మెతుకులలు నీకు తినిపించాలన్న సత్సంకల్పంతో కమిటీ మెంబరయిన మా బావగారితో పోరాడి ఆర్డరు నీ పేర వేయించాను. ఇది త్యాగం ఎంత మాత్రంకాదు. సాటి వాడిగా నా బాధ్యత.

వుంటాను!

ఇట్లు నీ

గ్రాడ్యుయేటు.

ఉత్తరం చదవటం ముగించిన - అన్నయ్య కళ్ళు ఆనందంతో చెమర్చాయి.

ఇది...వుదయం...శుభోదయం... అంటూ ఎక్కడో సన్నన గొంతు రాగాలాపన చేస్తోంటే - అన్నయ్య డెంసం లయగా తాళం వేస్తోంది.

★


ఎల్లప్పుడూ...

ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి.




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602

Regd. No. 300188


# ఏది రాధ?

★

రచన : "శ్రీమతి స్వరాజ్యలక్ష్మి"

(గతసంచిక తరువాయి)

"అంటే హైదరాబాద్ కేగా?!"

"అవును!,?" అయోమయంగా అందావిడ.

"అయితే సమస్య తీరినట్లే" అన్నాడు ప్రకాశం గారు తేలిగ్గా ఊపిరి పీలుస్తూ.

"అసలేమయ్యిందండీ?"

ఏమీా అర్థంగాక అడిగింది పార్వతమ్మ.

"మన మాధవి అల్లరితనం ఎవరికి తెలియనిది? సిటీలోనేగా హరీష్ హాస్పిటల్, అలాగే వెళ్ళి ఉంటూంది అక్కడికి కూడా. పాపం అతణ్ణి ఆటలు పట్టించింది" నవ్వారు ప్రకాశంగారు.

"ఏం చేస్తారిప్పుడు మరి?"

కంగారు వదిలిపెట్టి అడిగిందామె.

"యేముందీ ఉత్తరం వ్రాస్తాను, అన్ని వివరాలు తెలుపుతూ. అయితే మనమ్మాయి కాబోయే అల్లుడిని సస్పెన్స్‌లో పెట్టిందన్నమాట"

ఆ దంపతులిద్దరూ హాయిగా నవ్వుకున్నారు.

♦ ♦ ♦

శోభనంరాత్రి-

"రాధా!..." మత్తుగా, ప్రేమగా పిలిచాడతను

"నా పేరు మాధవి" ఆనాటి సంఘటన గుర్తుకు వచ్చి సిగ్గుతో తలవంచుకుంటూ అంది మాధవి.

"ఉహూఁ...నా హృదయాన్ని దోచింది మాధవి కాదు, రాధే... రాధగానే నా మదిలో చెరగని బొమ్మగా నిలచిపోయావు, నీలో మరే మాధవినీ చూడలేను. నీ కిష్టంలేదా చెప్పు రాధీ..."

దరిచేర దీసుకుంటున్న భర్త అనురాగానికి మురిసిపోతూ, "మీా నోటితో ఏ పేరు పిలిచినా నా కిష్టమే" అంది అరమోడ్పు కన్నులతో.

(సంపూర్ణం)